బాల్యానికి దూరమై 'దేవత' కాబోతుంటే, ఆమె హక్కుల అమలుకోసం జరిగిన పోరులో మా.వి.వే. భుజంకలిపి నడిచింది.

చేతబడి అనే మూఢనమ్మకంతో వివేచనను కోల్పోయి తల్లుల్ని సైతం తెగనరికే దుర్మార్గపు అమానుష కృత్యాలకు మా.వి.వే. ఎదురునిలిచింది. ఆ మూఢత్వంపై రాష్ట్రంలోని పలుప్రాంతాల్లో కార్యక్రమాలు చేపట్టి 'బాణామతి నిర్మూలన ఐక్య వేదిక'లో పాలు పంచుకుంది.

మానవవాదం, శాస్త్రీయ దృక్పథాలను నేటి యువతరంలో ప్రచారం చేయటానికి 'హ్యూమనిస్ట్ యూత్' విభాగాన్ని మా.వి.వే. ఏర్పర్చింది. పలు పాఠశాలల, కళాశాలల విద్యార్థులకు మేజిక్ ద్వారా, శిక్షణా తరగతుల ద్వారా మూఢనమ్మకాల నిర్మూలనా ఆవశ్యకతను గుర్తు చేసింది. ఏటేటా యువతరానికి మానవీయ విలువల పెంపుకొసం శాస్త్రీయ ఆలోచనల విస్తరణ కోసం అధ్యయన శిబిరాలు నడుపుతోంది. కుల, మత, కట్న వ్యతిరేకమైన పెళ్లిళ్లను ప్రోత్సహిస్తూ, 'నవతరం పెళ్లి వేదిక' ద్వారా ఆధునిక జీవన విధానాన్ని యువతకు అలవరుస్తోంది. మనుషులంతా "ఏకరక్త బంధువు"లేనని చాటుతూ రక్తదానాన్ని, శారీరక అవయవ దానాలను మా.వి.వే. ప్రచారం చేస్తోంది. ఇటీవల కాలంలో మగాళ్లలో పెరుగుతున్న మృగత్వ విలువల్ని ఇంటర్నెట్, టీవీ, సినిమాల ద్వారా ప్రజల్లో పెరుగుతున్న నిస్తేజతను, దానివల్ల రాబోయే తరానికి ఏర్పడే కీడును ప్రచారం చేసింది. కుటుంబంలో విలువల్ని ప్రోత్సహించేందుకు 'మానవవాద కుటుంబమేళా'లను నిర్వహిస్తోంది.

మానవ వికాస వేదిక చేస్తున్న కృషికి గుర్తింపుగా కొందరు దాతలందించిన విరాళాలతో 'హ్యూమనిస్ట్ సెంటర్' ఏర్పాటయింది. భవిష్యత్తులో హేతువాద, మానవ వాద ప్రచారాలకు అది కేంద్రం కాబోతున్నది.

సామాజిక ప్రగతిని కోరే మిత్రులారా! మా.వి.వే. ఆశయాలను బలపర్చండి. అది చేపట్టే కార్యక్రమాలను ప్రోత్సహించండి. మానవ వాదాన్ని ప్రోత్సహించడం ప్రతి భారతీయుని విధిగా భారత రాజ్యాంగంలోని అధికరణం **51 A(H)** చెపుతోంది. ఆ విధినే నిర్వహిస్తున్న మా.వి.వే. గురించి మరింతగా తెలుసుకోవటానికి, దానికి మద్దతుగా నిలవడానికి, 4వ రాష్ట్ర మహాసభలకు విచ్చేయండి. భావ సమైక్యతను మైత్రీబంధాన్ని చాటటానికి, కుటుంబాలతో తరలిరండి. కార్యక్రమాల నిర్వహణకు ఉదార హృదయంతో విరాళాలు అందచేయండి. భావ విప్లవ ప్రచారానికి, వైజ్ఞానిక పునర్వికాసానికి దోహదపడే ఈ మహాసభల్లో పాల్గొని, జయప్రదం చేయవలసిందిగా మీకు విజ్ఞప్తి చేస్తున్నాం.

4వ రాష్ట్ర మహాసభల నిర్వహణ కమిటీ

తేది: 15-08-2013

**మానవ వికాస వేదిక**

*mvvedika@gmail.com*

---

**వివరాలకు:** బి. జార్జి (8978836236), బి.బి.షా (9010840443),
ఎన్. విక్రమ్ (9394753743), కె.వి.ఆర్ (9390022200)